పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఊట్కూర్, జనవరి 18: పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించి పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని అన్నారు. గురువారం మండలంలోని బిజ్వారం జెడ్పీ పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులను సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి ప్రతిభను తెలుసుకున్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విద్యార్థులకు సూచించారు. మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో హెచ్ఎం ధనుంజయ, తరగతి ఉపాధ్యాయుడు ఆనంద్ పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి : డీఈవో రవీందర్

విద్యా ప్రమాణాలను పరిశీలిస్తున్న డీఈవో రవీందర్

నవాబ్‌పేట, జనవరి 18 : పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి.. మెరుగైన ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రవీందర్ సూచించారు. మండలంలోని కారుకొండ, ఇప్పటూర్, కూచూర్ ఉన్నత పాఠశాలలను, ఇప్పటూర్, రుక్కంపల్లి ప్రాథమిక పాఠశాలలను డీఈవో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యాప్రమాణాలను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు దశరథ్‌నాయక్, రామకృష్ణ, వెంకట్రామిరెడ్డి, హెచ్ఎంలు శ్రీకళ, కొల్ల నర్సింహులు, సీఆర్పీ జనార్దన్‌తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పాలమూరు, జనవరి 18 : మహబూబ్‌నగర్‌లోని కుమ్మరివాడ ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాశాఖ ఏఎంవో శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదేవిధంగా మార్కెట్‌లైన్ పాఠశాల, మదీనామసీద్ పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలను పరిశీంచారు. కార్యక్రమంలో సీఆర్‌పీ మొగులయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎన్టీఆర్ కళాశాలలో ఘనంగా సైనిక దినోత్సవం

పాలమూరు, జనవరి 18 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఆర్మీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్‌సీసీ జేసీవో జనరల్‌సింగ్ మాట్లాడుతూ ఆర్మీలో తన అనుభవాలను, ఆర్మీ విశిష్టతను, దేశ సేవలో ఆర్మీ పాత్రను తెలిపారు. దేశసేవలో విద్యార్థులు తమవంతు పాత్రను పోషించాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా.విజయ్‌కుమార్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలోఎన్ సీసీఅ ధికారిఏఎ న్‌వో రాజేశ్వరి, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

యూత్ మండలాధ్యక్షుల ఎంపిక

మూసాపేట(అడ్డాకుల), జనవరి 18 : అడ్డాకుల కాంగ్రెస్ పార్టీ యూత్ మండలాధ్యక్షుడిగా అడ్డాకులకు చెందిన శరత్‌కుమార్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీహరి తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యూత్ మూసాపేట మండలాధ్యక్షుడిగా మండలంలోని నందిపేట గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు ఆ పార్టీ మూసాపేట మండలాధ్యక్షుడు శెట్టి శేఖర్ తెలిపారు. వారు గురువారం వేర్వేరుగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డిఆ ధ్వర్యంలో ఎంపిక చేసి పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు..

మక్తల్ టౌన్, జనవరి 18 : విద్యార్థి దశలో విద్యార్థులు ఇష్టంతో చదివినప్పుడే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని మక్తల్ పట్టణ రెండో ఎస్సై ఆచారి అన్నారు. జక్లేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం చేత బాలకార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు మహిళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, పౌర హక్కులపై అవగాహన కల్పించామన్నారు. ఆకతాయిలు అమ్మాయిలను వేధిస్తే వెంటనే 1930, లేదా 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్ ,లింగన్న, రొక్యానాయక్, కల్యాణి, పాఠశాల హెచ్ఎం గురురావు, అధ్యాపక బృందం,విద్యా ర్థులు పాల్గొన్నారు.

అర్హులంతా ఓటరు నమోదు చేసుకోవాలి

- తాసీల్దార్ బ్రహ్మంగౌడ్

మూసాపేట, జనవరి 18 : 18 ఏండ్ల పైబడిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని తాసీల్దార్ బ్రహ్మంగౌడ్ సూచించారు. ఆయన తన కార్యాలయంలో గురువారం విలే కరులతో మాట్లాడుతూ మూసాపేట మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు, కొత్త ఓటరు నమోదుతో పాటు తప్పొప్పులు ఉన్నా సరిచేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 25న జాతీయ ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంప్‌నిర్వ హస్తున్నట్లు తాసీల్దార్ పేర్కొన్నారు.

20న ఇష్టాగోష్ఠి

మరికల్, జనవరి 18: మండలంలోని చిత్తనూర్‌తో పాటు రాష్ట్రంలో దాలావర్పూర్, హిందుపూర్ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీల ద్వారా మనవ జాతి మనగడకే ప్రమాదం ఏర్పడుతుందని, ఈ విషయమై ఈనెల 20న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఇష్టాగోష్ఠి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చిత్తనూర్ ఇథనాల్ వ్యతిరేఖ పోరాట సమితి నాయకులు మురళి గురువారం ప్రకటనలో తెలిపారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

కోస్గి, జనవరి 18 : అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం ఏఎస్సై శ్రీదేవి ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా పాల్గొన్నారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	AP22Y9135	MAHINDRA BOLERO MAXI TRUCK	2012

పై వాహనం తేది : 19-01-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: భూత్పూర్ ఆటో మాల్ యార్డ్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 | Ziauddin Mohd 9949237303

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

URGENT REQUIRED
★ఉద్యోగం లేక ఏం చెయ్యాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారా? అయితే ఈ అవకాశం మీకే మీ స్మార్ట్ ఫోన్ ను ఉపయోగించి ఇంటి వద్దనే ఉంటూ పార్ట్ టైమ్ గా లేదా ఫుల్ టైమ్ గా వర్క్ చేసుకొనవచ్చు, పార్ట్ టైమ్– 15000/-, ఫుల్ టైమ్ – 20000/- + మరిన్ని వివరాలకు వాట్సాప్ మెసేజ్ లేదా కాల్ చేయండి, Call or Whatsapp: 7032101190, 7569317474
ముఖ్య గమనిక: ఈ అవకాశం సీరియస్ పీపుల్స్ కి మాత్రమే.
NT- MBNR

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

DOCUMENT MISSING
శ్రీ మారేడు చిన్న వెంకట సుబ్బయ్య తండ్రి మారేడు సుంకన్న, వనపర్తి టౌన్, వనపర్తి జిల్లా, Document No. 18314/2018 సర్వే నెంబర్ 33/A/4 Plot No. 1393. 259 గజాలు గల ఒరిజినల్ డాక్యుమెంట్ వనపర్తి బస్టాండ్‌లో పోయినది ఎవరికైన దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు. 7981013566

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W) Additional Line
50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడండి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మూసాపేట, జనవరి 18 : మండలంలోని కనకాపూర్ తండాకు చెందిన రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్‌రెడ్డి తాసీల్దార్ బ్రహ్మంగౌడ్‌కు సూచించారు. గురువారం మూసాపేట రెవెన్యూ కార్యాలయ సముదాయంలో మూసాపేట మండలానికి చెందిని ముగ్గురు లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కనకాపూర్‌తండాకు చెందిన రైతులు వచ్చి ఎమ్మెల్యే జీఎంఆర్‌తో మాట్లాడుతూ తమ భూములు హెచ్‌బీఎల్ పరిశ్రమకు ఇవ్వాలని తమను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు రైతులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే స్థానిక తాసీల్దార్ బ్రహ్మంగౌడ్‌తో మాట్లాడుతూ రైతులను ఎందుకు బలవంతం చేస్తున్నారని, రైతులకు ఇబ్బందులకు గురిచేయొద్దని, వారి విన తిని పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ ఆంజనేయులు, శెట్టి శేఖర్, నాగిరెడ్డి, కృష్ణయ్య, తిరుపతయ్య గౌడ్, తాజోద్దీన్, నారాయణ, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో సమస్యను విన్నవించుకుంటున్న రైతులు

మెరుగైన విద్యనందించాలి

అంగన్‌వాడీ పిల్లలతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జనవరి 18 : అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన విద్యనందించాలని కలెక్టర్ శ్రీహర్ష సూచించారు. గురువారం పట్టణంలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలతో మాట్లాడుతూ అక్షరమాల, నెంబర్లను చెప్పించారు. భోజన సమయానికి అక్కడికి వచ్చిన తల్లిదండ్రులు కలెక్టర్‌తో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలో చదివించేందుకు వేరే గ్రామం నుంచి ఇక్కడకు వచ్చి అద్దె గది తీసుకొని ఉంటున్నట్లు ఓ చిన్నారి తల్లి చెప్పడంతో కలెక్టర్ సంతోషం వ్యక్తంచేశారు. ప్రైవే టు స్కూల్‌లో చదివే పిల్లల కన్నా మంచిగా రైమ్స్ చెబుతున్నారని, ఇలాంటి కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మరి కొన్ని మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తే పేదవారికి ఉపయోగకరంగా ఉంటుందని చిన్నారుల తల్లులు కలెక్టర్‌ను కోరారు. సిలబస్ పూర్తిగా అమలుచేస్తున్న టీచర్లను, మోడల్ అంగన్‌వాడీ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్న అధికారులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. గురువారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఎస్ఆర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 20, 21 తేదీల్లో ఓటరు జాబితాపై స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. బీఎల్‌వోలు పూర్తి వివరాలు అందజేస్తారన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. ఓటరు జాబితాలో పేరు, ఫొటో రెండుచోట్ల ఉంటే తొలగిస్తామన్నారు. పేటలో 200, మక్తల్‌లో 400 తొలగింపునకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. పేటలో 1,268, మక్తల్‌లో 1,482 ఓట్లకు నోటీసులు ఇచ్చి డిలీట్ చేశారన్నారు. ఫిబ్రవరి 8న తుది జాబితా వెలువడుతుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఆర్డీవో రాంచందర్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫిర్యాదుపై విచారణ

ధన్వాడ, జనవరి 18 : మండలంలోని రామకిష్టయ్యపల్లికి చెందిన మహబూబ్‌ఆలీ తన ఇంటిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఇటీవల ఫిర్యాదు చేసిన మేరకు గురువారం డీఎల్‌పీవో సుధాకర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి విచారణ చేశారు. ఫిర్యాదుదారులతో, పంచాయతీ సిబ్బందితో ఆయా వివరాలు తెలుసుకున్నారు. ఈ సమయంలో మహబూబ్‌ఆలీ అందుబాటులో లేరని తెలిపారు. విచారణ రిపోర్ట్‌ను కలెక్టర్‌కు అందజేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీ దగ్గర నిర్వహించిన విచారణలో సర్పంచ్ మాధవరెడ్డి, ఆశాబీ, శీవారెడ్డి, దామోదర్‌రెడ్డి, ఖజాపాషా, రహీం పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 18 : వార్డుల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. గురువారం బండ్లగేరి, రవీంద్రనగర్‌లో పారిశుధ్య పనులను పరిశీలించారు. వార్డు జవాన్లు పారిశుధ్య పనుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. వార్డులో తడి, పొడి చెత్త సేకరణ స్వచ్ఛఆటోల ద్వారా చేట్టాలని సూచించారు. చెత్తను రోడ్డుపై, వీధుల్లో, డ్రైనేజీల్లో వేస్తే జరిమానా విధించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

గ్రామాలాభివృద్ధికి నిధులు మంజూరు

ధన్వాడ, జనవరి 18 : మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం కోసం ధన్వాడ మండలానికి రూ.42 లక్షలు మంజూరయ్యాయని గున్ముక్ల ఎంపీటీసీ సుధీర్‌కుమార్, యూత్ మండలాధ్యక్షుడు సునీల్‌రెడ్డి తెలిపారు. రామకిష్టయ్యపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.10లక్షలు, గోటూర్, గున్ముక్ల గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, కంసాన్‌పల్లిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.2లక్షలు, మంత్రోనిపల్లి, ఎంనోనిపల్లిలో అభివృద్ధి పనులకు రూ.8లక్షలు, మరికల్ మండలం కన్మనూర్‌లో అసంపూర్తిగా ఉన్న హెల్త్‌సెంటర్ నిర్మాణానికి రూ.2 లక్షలు, ఏక్లాస్‌పూర్‌లో సీసీ రోడ్లు, గ్రావిటీ కెనాల్ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఆయాగ్రామాల నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు

మిడ్జిల్, జనవరి 18: వైన్‌షాపుల్లో మద్యం అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రెండు వైన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకచోట హోల్‌సేల్, ఇంకో దుకాణంలో రిటైల్‌గా అమ్ముతున్నారని గ్రామస్తుల సమాచారం మేరకు తనిఖీలు చేశామన్నారు. షాపుల వద్ద ధరల పట్టిక ఉంచాలని, నిబంధనల ప్రకారమే విక్రయించాలని సూచించారు. ఎస్సై వెంట ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

జాతీయ యువజనోత్సవాల్లో ఎంవీఎస్ విద్యార్థులు

యువజనోత్సవాల్లో ఎంవీఎస్ కళాశాల విద్యార్థులు

పాలమూరు, జనవరి 18 : మహారాష్ట్రలోని నాసిక్‌లో 27వ జాతీయ యువజనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈనెల 12 నుంచి 16వరకు నిర్వహించారు. మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–5 విద్యార్థి ఎల్.సాయికుమార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రతినిధిగా వెళ్లాడు. వికసిత్ భారత్ నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఉత్సవాలను ప్రారంభించారు. భారతదేశ అభివృద్ధి కోసం యువత ఆలోచనలను తెలుసుకోవడం, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడం, వివిధ రాష్ట్రాల సామాజిక నేపథ్యాలను, సాంస్కృతిక అంశాలను యువతకు తెలియజేయడమేనని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని సాయకుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్‌కు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో సత్తా

మహబూబ్‌నగర్‌టౌన్ : రన్నర్‌గా నిలిచిన బాలికల జట్టు

మక్తల్ టౌన్, జనవరి 18 : జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో మక్తల్ విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించడం ఆనందదాయకమని షూటింగ్ బాల్ తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం అన్నారు. గురువారం ఆయన మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 16 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరిగిన సౌత్ జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర జట్టులో నారాయణపేట జిల్లా మక్తల్‌కు చెందిన క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని తెలిపారు. జస్వంత్, మోహన్, బంగారు పతకాలు, జూనియర్ బాలికల విభాగంలో రీతురాజ్ పురోహిత్, శివమ్మ వెండి పతకాలు సాధించారన్నారు. సీనియర్ మహిళా విభాగంలో స్వప్న కాంస్య పతకం, పురుషుల విభాగంలో తిలక్‌సింగ్ రాజ్ పురోహిత్‌రెడ్డి పతకం సాధించారని పేర్కొన్నారు. ఈ క్రీడాకారులను మక్తల్ ఎమ్మెల్యే తోపాటు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అభినందించారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తాన్సింగ్, డీవైఎస్‌వో వెంకటేశ్‌శెట్టి, రూప, దామోదర్ ఉన్నారు.

సాఫ్ట్‌బాల్ టోర్నీలో రన్నర్‌గా..

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 18: నిజామాబాద్ జిల్లాలో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–14 సాఫ్ట్‌బాల్ టోర్నీలో జిల్లా బాలికల జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ అండర్–17 సెక్రటరీ రమేశ్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేందర్, నాగరాజు జట్టును అభినందించారు.

నేటి నుంచి రజతోత్సవాలు

నవాబ్‌పేట, జనవరి 18 : మండలంలోని కొల్లూరు గ్రామంలోని చింతలపురి చిన్మయస్వామి మఠం రజతోత్సవలను ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మఠాధిపతి నందీశ్వరస్వామి పేర్కొన్నారు. 19 న ఉదయం మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, ఇతర జిల్లా ఎమ్మెల్యేలచే ఆలయ ముఖద్వారం ప్రారంభోత్సవం, అలాగే రజతోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

నవాబ్‌పేట, జనవరి 18: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి నవాబ్‌పేట మండలం నుంచి ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు భారీగా తరలివెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యనాయకుడు హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో నేతలు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ముడా డైరెక్టర్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

మద్దూర్ (కొత్తపల్లి) జనవరి 18: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ఈ సమావేశానికి 'కాడ' ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ నర్సింహ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

మరికల్, జనవరి 18: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వామి వివేకానంద విగ్రహ ప్రాంతంలో కొందరు అనుమతి లేకుండా డబ్బాలు వేసి ఆక్రమణకు పాల్పడ్డారని యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్ గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామ సర్పంచ్ కస్పే గోవర్ధన్, ఉప సర్పంచ్ శివకుమార్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో సిబ్బంది ఆక్రమణలను తొలగించారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని రాస్తారోకో

- తాసీల్దార్ హామీతో విరమించిన ప్రజలు

మక్తల్‌లో రాస్తారోకో చేస్తున్న మండల ప్రజలు

మక్తల్ టౌన్/మరికల్, జనవరి 18 : శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని మక్తల్ మండల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి విషయానికి ఆధార్ అనుసంధానం చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. గతంలో దిగిన ఆధార్ కార్డులో తప్పులు ఉండడం వల్ల వాటిని సరిచేసుకోలేక సమస్యను పరిష్కరించుకోలేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. రాస్తారోకో విషయాన్ని తెలుసుకున్న స్థానిక తాసీల్దార్ సువర్ణరాజ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని, ప్రజలతో మాట్లాడారు. రెండు రోజుల్లో మక్తల్ పట్టణంలో శాశ్వతమైన ఆధార్ కేంద్రాలను రెండు ఏర్పాటు చేసేలా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. సుమారు గంటపాటు చేపట్టిన రాస్తారోకోతో జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలో ఆధార్‌కేంద్రం లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్రం ఏర్పాటు చేయాలని గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గతంలో రెండు ఆధార్‌కేంద్రాలు ఉన్నాయని, వాటిని మూసివేయడంతో 30 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోందన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, కలెక్టర్ శ్రీహర్ష స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో రాజేశ్, సర్పంచ్ గోవర్ధన్, మండల కోష్టన్ సభ్యులు మతీన్, రామన్‌గౌడ్, మహేశ్, ఆంజనేయులు, బసంత్, కర్లీకృష్ణయ్య, కొండప్ప, శివకుమార్, కమల్ పాల్గొన్నారు.

విద్యా సమాచారం

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఊట్కూర్, జనవరి 18 : 2024–25 విద్యాసంవత్సరానికి గానూ ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఊట్కూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత గురువారం ప్రకటనలో తెలిపారు. జనవరి 20వరకు రూ.100 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదివే అన్నిపాఠశాలల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే ప్రతిష్టాత్మకంగా నడుపబడుతున్న 38 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సీఓఈ (ప్రతిభ) కళాశాలల్లో ఇంటర్మీడియట్